ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 13 జనవరి, 2025 | పేజీలు : 06

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే, టిజి క్యాబ్ చైర్మన్



**ప్రజాపక్షం/ఐనవోలు :** హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి వారిని వర్దన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు, టిజి క్యాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు ఆదివారం దర్శించుకున్నారు. ఐనవోలు మల్లిఖార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు (జాతర 2025) పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్దన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యేను ఆలయ ఉత్సవ కమిటీకి చైర్మన్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదోడి కలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి

### మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** పేదోడి కలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హనుమకొండ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలతో పాటు అభివృద్ధిని సంక్షేమాన్ని సమ ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదోడి కలను నెరవేర్చాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పటై రెండో సంవత్సరంలో అడుగు పెటట్టామని ప్రత్యేక శ్రద్ధతో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. జనవరి 26వ తేదీ నాడు 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పేదవాడి ప్రతి ఇంటికి ఇందిరమ్మ ప్రభుత్వ ఫలాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. అదేవిధంగా రైతు భరోసా.. రైతన్నను రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా ఎన్నో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతును రాజు చేయాలని ఉద్దేశంతో 12 వేల రూపాయలను రైతు భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం అందించనుందన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలనేదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసాను అందిస్తామన్నారు. అర్హులైన, వ్యవసాయోగమైన ప్రతి ఎకరాకు సంవత్సరానికి రెండు విడతలుగా రెండు పంటలకు రైతుభరోసాను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా నాలుగు స్కీములే కాకుండా, ప్రతి కార్యక్రమాన్ని, చట్టాన్ని ప్రజల ముందు పెడుతుందన్నారు. ప్రతి గ్రామంలో అధికారులు గ్రామ సభ పెట్టి నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తారన్నారు. జనవరి 26 నుంచి నాలుగు ప్రభుత్వ పథకాలు పంపిణీ కాబోతున్నాయని అన్నారు. రైతు భరోసా ఎంపికలో ఎలాంటి పక్షపాతం లేదన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయడంలో జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని, ప్రతి గ్రామంలో గ్రామసభను ఒకరోజు పా టు నిర్వహించాలన్నారు. గ్రామసభలు ప్రశాంత వాతావరణంలో జరగాలన్నారు. ప్రభుత్వానికి అధికారులకు మంచి పేరు వచ్చే విధంగా నిష్పక్షపాతంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా నాలుగు ప్రభుత్వ పథకాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వెనకడుగు వేయదన్నారు. ఎక్కడ చిన్న తప్పిదం జరగకుండా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి లబ్ధిదారున్ని ఎంపిక చేసేందుకు కలెక్టర్లు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఏ కార్యక్రమం జరుగుతుందో కలెక్టర్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొక్కుబడిగా చేయకుండా చిత్తశుద్ధితో అధికారులు ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేందుకు కలెక్టర్లు, అధికారులు కృషి చేయాలన్నారు.ఈ మీడియా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, దనసరి సీతక్క, మేయర్ గుండు సుధారాణి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, కుడా ఛైర్మన్ వెంకట్రాం రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ముగిసిన..

# టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్ష

డిఇఒ రాజేందర్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి లో ఆదివారం నిర్వహించిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ డ్రాయింగ్ లోయర్ పరీక్ష ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రాజేందర్ తెలిపారు. ఈ పరీక్షలకు 148 మంది దరఖాస్తు చేసుకోగా 87 మంది హాజరైనట్లు 61 మంది గైర్హాజరైనట్లు, డ్రాయింగ్ హయ్యర్ విభాగంలో 58 మంది దరఖాస్తు చేసుకోగా 44 మంది హాజరైనట్లు 14 మంది గైర్హాజరైనట్లు, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్ విభాగంలో 10 మంది దరఖాస్తు చేసుకోగా 9 మంది హాజరైనట్లు ఒక్కరు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మధ్యాహ్నము డ్రాయింగ్ లోయర్ విభాగంలో 148 మంది దరఖాస్తు చేసుకోగా 85 మంది విద్యార్థులు హాజరైనట్లు 63 విద్యార్థులు గైర్హాజరైనట్లు, డ్రాయింగ్ హయ్యర్ విభాగంలో 58 మంది దరఖాస్తు చేసుకోగా 44 మంది హాజరైనట్లు 14 మంది గైర్హాజరైనట్లు టైలరింగు ఎంబ్రాయిడరీ హయ్యర్ విభాగంలో 10 మంది దరఖాస్తు చేసుకోగా 9 మంది హాజరైనట్లు ఒక్కరు గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రంను జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఏసీజిఇ పరిశీలించి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలియజేశారు. పరీక్ష కేంద్రంలో పరీక్షల నిర్వహణ పట్ల మౌలిక సదుపాయాల పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. వీరి వెంట చీఫ్ సూపరింటెండెంట్ కె. సరోత్తంరెడ్డి, డిపార్ట్మెంటల్ అధికారి కుసుమ కృష్ణమోహన్ సిట్టింగ్ స్క్వాడ్ డిటి గణపురం పంతంగి భాస్కర్ ఉన్నారు.

## అట్టహాసంగా జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం




**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** స్వామీ వివేకానంద జయంతిని పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక చైర్మన్,విశ్వ కళారత్న పోలోజు రాజకుమార్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని త్యాగరాజ గాన సభలో ఏర్పాటుచేసిన స్వామీ వివేకానంద జయంతి ఉత్సవాల కార్యక్రమానికి వరంగల్ కు చెందిన ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, విశ్వ కళావిరాట్ డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా శాంతి కృష్ణ మాట్లాడుతూ ప్రజాసేవనే పరమాత్మని సేవగా భావించి నిస్సహాయులకు సహాయాన్ని అందజేయాలని స్వామీ వివేకానంద జాతీయ పురస్కార గ్రహీతలను కోరారు. ఘనమైన భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతుడు స్వామి వివేకానందుడని వారి మార్గాన్ని అనుసరించి మానవతా విలువల్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని కోరారు. వ్యవస్థాపక చైర్మన్, పోలోజు రాజకుమార్ మాట్లాడుతూ విభిన్న రంగాలలో,సమాజ సేవలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక తరపున పురస్కారాలను ప్రధానం చేస్తున్నామని, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అతిథుల సమక్షంలో సరస్వతీ మాత ఉపాసకులు డాక్టర్ దైవజ్ఞ శర్మ జ్యోతి ప్రజ్వలన గావించి ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడారు.అనంతరం విభిన్న రంగాలలో విశేష కృషి చేసిన వారికి జాతీయ పురస్కారాలు అందించారు. ఈ సందర్బంగా విశిష్ట అతిథిగా హాజరైన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ ను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పనపల్లి భాస్కరాచారి,ప్రఖ్యాత చిత్ర కళాకారుడు డాక్టర్ మండలి లక్ష్మ ణ బాబు,డాక్టర్ పోలోజు భాస్కరాచార్యులు,అమృత పూడి రేవతి,వివిధ రంగాలలో సామాజిక సేవలు అందిస్తున్న పలువురితో పాటు,పురస్కార గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

# కురుమ కుల సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

### క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే దొంతి హామీ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో కురుమ కులసంఘం భవన నిర్మాణానికి రూ 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామి ఇచ్చారు. నర్సంపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు తమకు నియోజకవర్గ స్థాయిలో కుల సంఘం భవనం లేదని, భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే మీరు ఐక్యమై స్థలాన్ని ఏర్పాటు చేసుకుంటే రూ. 20 లక్షల తో భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, బీరప్ప కురుమ కుల సంఘం డివిజన్ అధ్యక్షుడు బుడగొండ భిక్షపతి, కార్యదర్శి కంకల రాజు కుమార్, కోశాధికారి అల్లి రవి, డివిజన్ భాద్యులు కోరె సుధాకర్, కంచు రాజు, కంచు రవి, కొమ్మ కిరణ్, అమ్మ కిరణ్, చీర వెంకట నారాయణ పాల్గొన్నారు.

## నాగారం గ్రామాన్ని మండల కేంద్రంగా గుర్తించాలి



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని చివరి గ్రామం నాగారం ఎంతో పెద్ద గ్రామమని మండల కేంద్రానికి చాలా దూరంగా ఉందని గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం పరిపాలన అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో మండలాలు ఏర్పాటు చేస్తున్న తరుణంలో నాగారం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు మానుకోట మాజీ శాసనసభ్యులు వేం నరేందర్ రెడ్డి నికలిసి నాగారం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని, విజ్ఞప్తి చేశారు. నాగారంలో ఉండబడిన మహిళా సంఘాలు, బ్యాంకు ఖాతాదారులు, రైతులు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు, ఎన్ని ఉన్నాయో వివరంగా వేం నరేందర్ రెడ్డికి వివరించారు. మండల కేంద్రంగా నాగారం గ్రామాన్ని ప్రభుత్వం గుర్తిస్తే ప్రభుత్వ భవనాలు నిర్మించుకోవడానికి ప్రభుత్వ స్థలం గ్రామంలో అనుకూలంగా ఉందని ఆయన గుర్తు చేశారు. ఇందుకు గాను వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు.

## సమాజ సేవలో ముందున్న ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ సమాజ సేవలో ముందున్నదని ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పేరుకారి శ్రీధర్ రావు అన్నారు. ఆదివారం ఏకశిలా పార్క్‌లో జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 303 ఆధ్వర్యంలో ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరికారి శ్రీధర్ రావు అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన సామాజిక సేవలను గుర్తించి నగతి బహుమతి తీసుకోవడం ఆనందంగా ఉందని, ఇక ముందు కూడా ఏదో ఉత్సాహంతో ఓరుగల్లు వాకర్ అసోసియేషన్ కమిటీ సభ్యులందరూ కూడా సామాజిక సేవలో ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వచ్చిమట్ల ఎల్ల గౌడ్, తడుక కుమారస్వామి, దేశం లక్ష్మీ నారాయణ, జంగా గోపాల్ రెడ్డి, విరాకుల భారతి, అంకం సదానందం,కనుకుంట్ల రవికుమార్ పాల్గొన్నారు.

## స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోని ఈతరం యువత ముందుకు సాగాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశానుసారం, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సూచనలతో ఆదివారం నర్సంపేట పట్టణంలో స్వామి వివేకానందుని జయంతి వేడుకలను నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహం లేకపోవడం శోచనీయమన్నారు. వరంగల్ రోడ్ జంక్షన్ లో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటుకై భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. స్వామి వివేకానంద గొప్పతనాన్ని వివరించారు. స్వామి వివేకానంద జయంతి రోజున ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో జాతీయ యువజన దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన స్వామి వివేకానంద అని కొనియాడారు. ఈ పర్వదినాన్ని భారతీయులు ప్రతి సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, కౌన్సిలర్ గోల్యా నాయక్, బానోతు వీరన్న, సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్. జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విఘ్నేష్, జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, చిలువేరు అన్వేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నూనె రంజిత్, నర్సంపేట పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, దుగ్యాల సమ్మయ్య, కందికొండ శ్రీనివా స్, కాసుల నాగేందర్, ముత్యం శ్రీనివాస్, తౌటం నిశాం త్, వరంగటి రాజకుమార్, ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ రాజేందర్, నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి రాము, నర్సంపేట పట్టణ బూత్ అధ్యక్షులు బూ రుగు సాయి రాజు, అబ్బర బోయిన రాజు, తదితరులుపాల్గొన్నారు

## బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి అమానుషం

**ప్రజాపక్షం/నర్సంపేట:** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరితే ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టడం, పార్టీ ఆఫీసులను ధ్వంసం చేయడం మూర్ఖత్వమని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ అన్నారు. ఈనెల 11న యాదాద్రి భువనగిరి జిల్లా బారాస కార్యాలయం పై దాడి చేసిన ఘటనను తీవ్రంగా బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో తప్పులను ఎత్తిచూపితే ప్రతి విమర్శ చెయ్యాలి తప్ప ఇలా ఆఫీసులపై భౌతిక దాడులకు దిగటం సరికాదన్నారు. హోం మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే దాడులు జరుగుతున్నాయని, కాంగ్రెస్ చేసిన మోసాలపై బారాస యాదాద్రి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేకే దాడి చేశారని విమర్శించారు. పాలన వైఫల్యాలను ఎత్తి చూపిన ప్రతిపక్షంపై దాడులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియూ జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ శివరాత్రి స్వామి, నాయకులు మద్దెల సాంబయ్య, సంపంగి సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట లోని మాదన్నపేట రోడ్డు బిసి పవర్ కార్యాలయంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలలో వివేకానందుని చిత్రపటానికి యువజన సంఘాల సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షులు, భారత చైతన్య యువజన పూలే వారసుల రాజ్యం రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ పూలమాలవేసి, మిఠాయి పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసాల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి ఆయనకు ఉందన్నారు. అలాంటి స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో ప్రయాణించాలన్నారు. బీసీ పవర్ నర్సంపేట డివిజన్ అధ్యక్షులు సుభాష్, బీసీ పవర్ నర్సంపేట నియోజకవర్గ డివిజన్ ఉపాధ్యక్షులు మోడం రామకృష్ణగౌడ్, ఆజాద్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు పాక ప్రవీణ్ కుమార్, బీసీ పవర్ వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు సంగినేని లక న్ కుమార్, బీసీ పవర్ పట్టణ యూత్ అధ్యక్షులు బూస రంజిత్, బీసీ పవర్ కార్మిక విభాగం పట్టణ అధ్యక్షులు గడ్డం వినయ్, మార్షల్ యూత్ సభ్యులు బోయిన షణ్ముఖ, మాలోత్ బన్నీ, పైసా మెట్టు, తదితరులు పాల్గొన్నారు

## రక్తదానంలో ప్రగతి యూత్ ప్రతిభ మరువలేనిది



**ప్రజాపక్షం/కమలాపూర్:**ప్రగతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రగతి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం యూత్ సభ్యుల ప్రతిభ మరువలేనిదని కమలాపూర్ సిఐ హరికృష్ణ అన్నారు. వివేకానందుని జయంతి జాతీయ యువజన ఉత్సవాన్ని పురస్కరించుకోని ప్రగతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రగతి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుప్రతిలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రక్తదాన శిబిరంలో 50 మందికి పైగా రక్తదానం చేశారు. రక్తదాన శిబిరాన్ని స్థానిక సిఐ హరికృష్ణ, వైద్యులు వరుణ్ మాధవ్, ప్రియాంక, యూత్ స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు బాలసాని కుమారస్వామి, పబ్బు అశోక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, వయానాడు ఎంపి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను కమలాపూర్ బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలసాని రమేష్, బొల్లం రాజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రమేష్, దాసి శంకరయ్య, మెందు నర్సయ్య, యూత్ కాంగ్రెస్ అ సెంబ్లీ కార్యదర్శి ఆడెపు శ్రీకాంత్, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రె స్ డెంట్ చేరాల రోహిత్, కుక్కల కుమార్, ప్రధాన కార్యదర్శి పు ల్ల వెంకటేష్, గాలీబు నవీన్, మొగిళిచర్ల శ్రీనివాస్, మిల్కూరి అరవింద్, వాసాల శ్రీనివాస్, వ్యవసాయ కమిటి డైరెక్టర్ కిన్నెర కృష్ణమూర్తి, నాగరాజు, పరశురాములు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకంఠమహేశ్వర గౌడ పరపతి సంఘం ద్వితీయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధి ముచ్చర్ల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ఆవరణంలో ఆదివారం సంఘం ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం అధ్యక్షుడు చిర్ర సుమన్ గౌడ్ మాట్లాడుతూ పొదుపు అనేది వ్యక్తి యొక్క అభివృద్ధికి సహకరిస్తుందని, అదేవిధంగా ఇతరులతో మానవత్వ సంబంధాలు ఏర్పడతాయని తెలియజేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేసిన వారికి సంఘం బలోపితానికి సహకరించిన ప్రతి సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కోశాధికారి మదూరి మనోహర్ గౌడ్,చిర్ర రామన్న గౌడ్, తాబెట్టి రమేష్, రాజు, నాగరాజు,చలం,సంపత్, పున్నం,సత్యం,వెంకటేశ్వర్లు, దశరథం,శశిధర్,రాజ్‌కుమార్, బుచ్చిరాజు,రాజేష్,వంశీ పాల్గొన్నారు.

## కబడ్డీలో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో 24వ జిల్లా స్థాయి కబడ్డీ సబ్ జూనియర్ ఇంటర్ జోనల్ టోర్నమెంట్, సెలక్షన్స్ ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మహ్మద్ అజీజ్ ఖాన్, కబడ్డీ అసో సియేషన్ జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల సా రంగపాణి, వరంగల్ కబడ్డీ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి అ బ్దుల్ ఖాన్ హాజరై ప్రారంభించారు. జోన్ ఛైర్మన్ మాచర్ల కుమా రస్వామి, సెక్రటరీ పచ్చునూరి సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో 5జోన్ల క్రీడా కారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజీజ్ ఖాన్ మాట్లాడుతూ ఇక్కడ సెలెక్టయిన వారు హనుమకొండ క్యాంపులో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎఎస్ఐ సంపత్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టంపెల్లి ఐలయ్య,నాయకులు ఊ స కోయిల ప్రకాష్, గజ్జెల రమేష్, మాజీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కనబడకుండా చించివేసిన ఫ్లెక్సీ

### ఫ్లెక్సీ చించివేతపై పోలీసులకు ఫిర్యాదు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసారు.మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంఎల్‌ఏ ప్రవీణ్ రెడ్డి ఇతర కాంగ్రెస్ నేతలతో ఉన్న ఫ్లెక్సీ శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చించివేసారని తెలిపారు.ఈ ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివారం ములుకనూరు పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపాడు. రాజకీయంగా ఎదుర్కొలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ఫ్లెక్సీ చించివేత మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## ఆదివాసీ కాంగ్రెస్ శిక్షణ తరగతులు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** అఖిల భారత కాంగ్రెస్, తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర ట్రైకార్,ఆదివాసీ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ నాయకులకు శిక్షణ తరగతులు గత వారం రోజుల నుంచి నాగార్జునసాగర్ లో నిర్వహించారు.ఆదివారం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంద్ర శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామచంద్రనాయక్, బాలు నాయక్, మందల సామేల్ పాల్గొన్నారు.మంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎస్సీ, సబ్ ప్లాన్, ఐదవ షెడ్యూలు, మరికొన్ని చట్టాలను పగడ్బందీగా అమలు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. శిక్షణ పొందిన నాయకులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వరంగల్ డిసిసి ఎస్టి సెల్ చైర్మన్ రవీంద్ర నాయక్ ప్రశంస పత్రం అందుకున్నారు.

## లక్ష బిల్వార్చనలో వీరభద్రస్వామి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** కొత్తకొండ వీరభద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి వారికి పంచామృత అభిషేకం, లక్ష బిల్వార్చన నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు గణపతి పూజ, పుణ్యావాచనం, నిత్యోపాసన, నిత్యహోమాలు, హారతి, మంత్రపుష్పం, లక్ష ప్రతులతో ప్రత్యేక పూజలు చేసారు. లక్ష బిల్వార్చనలో స్వామివారికి సమర్పించే ఒక్కొక్క త్రిదళంతో మూడు జన్మల పాప సంహారం జరుగుతుందని, తద్వారా కోరిన కోరికలు తీరుతాయని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం జాతర ఉత్సవ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, ఇఒ కిషన్ రావు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, శ్రీకాంత్, వినయ్ శర్మ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల వేద మంత్రాలతోనే దేశం సుభిక్షం



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** బ్రాహ్మణుల వేద మంత్రాలతోనే దేశం సుభిక్షంగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని పిఎస్ఆర్ కన్వెన్షన్‌లో తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రంగావఝుల సుధాకర్‌శాస్త్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపల్లి జగన్మోహన్‌శర్మ హాజరైన సమావేశంలో ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సనాతన ధర్మం పాటించాలంటే బ్రాహ్మణులు తమ వృత్తిని కొనసాగిస్తూ, వారి పిల్లలను కూడా వారి పురోహిత వృత్తినైపుణ్యాన్ని ప్రోత్సహిస్తూ వేదపఠనం వైపు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. బ్రాహ్మణుల వేద మంత్రాలు లేకుంటే రాబోయే రోజుల్లో శుభ, అశుభ కార్యాలకు తీవ్ర అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉంటుందన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో పురోహిత బ్రాహ్మణత్వం కరువైందని బ్రాహ్మణుల వృత్తిని వారసులు పుణికిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో బ్రాహ్మణ భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని ప్రభుత్వ చీఫ్ విప్ హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో అర్చకులకు అందాల్సినదూప దీప నైవేద్యాలకు సంబంధించిన వేతనాలను కూడా చెల్లించేందుకు కృషి చేస్తానని డాక్టర్ రాంచంద్రునాయక్ హామీ ఇచ్చారు. అనంతరం మహబూబాబాద్ జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూరి రామేశ్వరావు, ప్రధాన కార్యదర్శి గాడిచెర్ల నాగేశ్వర సిద్ధాంతి, కోశాదికారి సముద్రాల విజయసారథి, ఏఐబిఎఫ్ కోశాధికారి కొండపల్లి కేశవరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి వాణి, ప్రధానకార్యదర్శి గాయత్రి కులకర్ణి, నెమిలికొండ కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం రాజు నరసింహారావు, కోశాధికారి శ్యాంసుందర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష దప్పులు 1000 గొంతుల గర్జన సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** ఫిబ్రవరి 7 తారీఖు జరగబోయే లక్ష దప్పులు 1000 గొంతులా గర్జన సభను విజయవంతం చెయ్యాలని మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల ఫిబ్రవరి 7 తారీఖు జరగబోయే లక్ష దప్పులు 1000 గొంతులా గర్జన సభను విజయవంతం చేయుటకై అన్ని కుల సంఘాల అన్ని పార్టీల నాయకుల సంఘీభవ సమావేశం నిర్వహించగా సభ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు మార్గం బిక్షపతి, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగలు హాజరై మాట్లాడుతూ ఇప్పటికీ ఐదు నెలలు గడిచిన అత్తర్ కమిషన్ పేరుతో కాలయాపన చేస్తూ స్పష్టమైన వైఖరి తెలపకపోవడం మాదిగలు వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా గర్జన కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఆగ్రా వేశాలకు గురిగవడం జరుగుతుందన్నారు. మంద కృష్ణ మాదిగ తీసుకున్నటువంటి ఈ నిర్ణయం ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి అన్ని కుల ప్రజా సంఘాల, పార్టీల సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు. వర్ధన్నపేటలో ఉన్నటువంటి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు ఎస్సీ వర్గీకరణను సమర్థించే ప్రజాస్వామిక వాదులు అందరూ హైదరాబాదుకు బయలుదేరి విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్యాల దేవేందర్ వర్ధన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యం సంపత్ గౌడ్, మాజీ సర్పంచ్ నల్లబెల్లి దుగ్యాల వాసుదేవారావు, సొసైటీ డైరెక్టర్ దోమకొండ శ్రీనివాస్, మేర బిజెపి పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ, మాదిగ ఎమ్మెస్పీ వర్ధన్నపేట మండల అధికార ప్రతినిధి బిర్రు రమేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ వర్ధన్నపేట నాయకులు మంద నాని మాదిగ, ఎంఎస్ఎఫ్ వర్ధన్నపేట నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పడు పట్టాచేయించుకుని ఇబ్బందులకు గురిచేసున్నాడని ఆవేధన చెందుతున్న రైతు



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని సోడశపల్లి గ్రామానికి చెందిన మెరుగు సంజీవరెడ్డి తనవ్యవసాయ పొలంలో వరినాటుకోసం 12బస్తాల సీడ్‌వరిధాన్యంను అలుకగా వరినారు ఏపుగా వచ్చి నాటు వేసే సమయానికి ఆదివారం పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఓకానిస్టెబుల్ గడ్డిమందు పిచికారి చేసేసరికి వరినారు ఎండిపోతోందని రైతు ఆవేదన చెందుతున్నాడు. గతంలో ఓ కానిస్టేబుల్ త న వ్యవసాయభూమిని ఎకరం భూమిని అమ్మగా అతడు నాకు పూర్తిగా డబ్బులు చెల్లించకుండానే ఎకరం ఇరువై గుంటల భూమిని అక్రమంగా పట్టా చేయించుకొని అ మ్మిన చోట కాకుండా వేరేభూమిని పట్టాచేయించుకొని పోలీస్‌శాఖ అధికారుల నాగుప్పిట్లో ఉన్నారనే భరోసాతో నాపైఅక్రమకేసులు పెడుతూ కరెంట్ స్టాటర్, వైరు, పైపులను పలుమార్లు ధ్వంసం చేశాడని పోలీస్‌స్టేషన్‌లో కేసు లు పెట్టినా పట్టించుకోవడంలేదని రైతు సంజీవరెడ్డి ఆవేధన చెందుతున్నాడు,తహశీల్దార్‌కు,కలెక్టర్‌కు,వరంగల్ పోలీస్ కమిషనర్‌కార్యాలయంలో కూడా ఫిర్యాదుచేసినా పట్టించుకున్న నాధుడే లేదని ఆవేధన చెందుతున్నాడు, తహశీల్దార్ కార్యాలయంలో అమ్మిన భూమిని కాకుండా వేరే భూమిని పట్టా చేశారని తహశీల్దార్‌కు,ఆర్‌డిఒకు ఫిర్యాదుచేసినా పట్టించుకోక పోడంతో కోర్టును ఆశ్రయించానని ఇప్పుడు కోర్టులో కేసునడుస్తోందని తెలిపినా నిజనిజాలు తెలుసుకోకుండానే నాపైనాకుటుంబ సభ్యులపై పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెడుతున్నారే కాని నాఆవేధనగూర్చి పట్టించుకున్న నాధుడేకరువయ్యారని ఆవేధన చెందుతున్నాడు ఇకనైనా పోలీస్ అధికారులు,రెవెన్యూ అధికారులు అమ్మిన భూమిపత్రాలను పరిశీలించి మాఇరువురికి న్యాయం చేయాలని కోరుతున్నాడు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ఏటూరునాగారంః** మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్ వెయ్యి గొంతుల లక్షల డబ్బుల మాదిగల మహా సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగల చైతన్య రథయాత్ర మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్ వెయ్యి గొంతులు లక్ష డబ్బులు మాదిగల మహా సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కళాచైతన్య యాత్ర నిర్వహించారు. 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటం చివరి సమయంలో అమలు కోసం మరొక ఆత్మగౌరవ పోరాటం చేయాలని, 59 కులాల హక్కుల సమాన సామాజిక న్యాయం కోసం ప్రతి మాదిగబిడ్డ డప్పుతో కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళా నాయకులు రాష్ట్ర కోఆర్డినేటర్ గోల్కొండ బుచ్చన్న వెయ్యి గొంతులు లక్ష డప్పులు ములుగు జిల్లా అధ్యక్షులు రేలా కుమార్, మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎంఎస్‌పి ములుగు జిల్లా అధ్యక్షులు, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి, జిల్లా అధ్యక్షులు మోతే రమేష్, మందపెల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో ఆశావహులు అందలమెక్కేనా..?

**ప్రజాపక్షం/వేలేరు :** త్వరలో జరుగబోయే స్థానికసంస్థలఎన్నికల కోసం రిజర్వేషన్‌లు ఖరారుకాకముందే హనుమకొండజిల్లా వేలేరు మండలంలోని వివిధపార్టీలకు చెందిన కొంతమంది చోటామోటా రాజకీయ నాయకులు తమకు అనుకూల వర్గీయులను సమూహాలుగా ఏర్పాటు చేసుకొని ఎవరికివారే మేమే ప్రజాసేవకే అంకితమై ప్రజలకోసం అహర్నిశలు కృషిచేస్తామంటూ ప్రజలల్లో తిరుగుతూ వివిధరకాల శుభ, అశుభ కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజలమన్ననలను పొందదండంకోసం తమకు అంగబలం ఉంది, ఆర్థిక బలం ఉందంటూ తృణమో, ప్రణమో ఖర్చుచేసుకుంటూ ప్రజాభిప్రాయం పొందడానికి ప్రయత్నం చేస్తున్న ఆశావహులు స్థానిక సంస్థాల ఎన్నికలలో అందలమెక్కేనా..? అనేఅనుమానాలు ప్రజలలోవ్యక్తమవుతున్నాయి వివిధపార్టీలలోని మండలస్థాయి రాజకీయనాయకులు నేనేగొప్పఅనే ఉద్దేశంతో వివిధపార్టీల అధినాయకత్వం మెప్పు పొందడానికి ప్రయత్నిస్తున్నవారి ఆశలు ఫలించి పార్టీల నుండి టిక్కెట్‌లు లభించేనా అనేవిమర్శలు ప్రజలలో జోరుగా ప్రచారం జరుగుతుంది.ఇంతగా ప్రజలకు తృణమో,ప్రణమో ఖర్చు చేసినప్పటికి పార్టీ టికెట్ రాకబంగపాటు ఎదురైతే స్వతంత్ర అభ్యర్థులుగా భరిలోకి దిగే ఆశావహులను స్థానిక ఎన్నికలలో ప్రజలు ఆదరించి అందలమెక్కేనా అనిమండలప్రజలుఅనుమానాలు వ్యక్తం చేస్తున్నా ఆశావహులకు ఆశలు ఫలించేనా అనేఅనుమానం వ్యక్తమైతోందని బాహాటంగానే చర్చజరుగుతోంది.

## శాసనమండలిలో ఉపాధ్యాయుల సమస్యలపై సరైన ప్రాతినిధ్యం లేదు




**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :**ఉపాధ్యాయ, అ ధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం పోరాడతానని జాక్టో అధ్యాపక ఆచార్య సంఘాల ఎమ్మెల్సీ అభ్యర్థి పూ ల రవీందర్ అన్నారు.శాసనమండలిలో అధ్యాపకుల సమస్యల పట్ల ప్రాతినిధ్యం సరిగ్గా జరగడం లేదని, ఫలితంగా అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని అన్నారు. హనుమకొండ ఎస్‌టియూ భవన్ లో హనుమకొండ జిల్లా అధ్యక్షులు కామగోని రాంబాబు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ ఆట సదయ్యతో కలిసి ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియూ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసం నాగరాజు, జనగామ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్సిమయ్య, రాధాకృష్ణ, బిసిటిఎ వరంగల్ జిల్లా అధ్యక్షులు శైలేందర్, ఎస్‌టియూ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మొదలైన నాయకులు పాల్గొన్నారు.

# స్నేహపూర్వక సంబంధాలను మెరుగు పరిచేది క్రీడలు

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి
ధూల్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడోత్సవాలు



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** క్రమశిక్షణకు మారుపేరు క్రీడలు.. సమాజంతో స్నేహపూర్వక సంబంధాలను పంచుకోవడానికి చక్కని వేదిక ఈ క్రీడా టౌర్నమెంట్‌లు అని జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మద్దూరు మండల మాజీ జడ్పిటీసి గిరి కొండల్‌రెడ్డి, ధూల్మిట్ట గ్రామ తాజామాజీ సర్పంచ్ దుబ్బుడు దీపికా వేణుగోపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ధూల్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు నిర్వహిస్తున్న క్రీడాపోటీలు ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణవలో ఘనంగా ప్రారంభమైనాయి. రెండు రోజుల పాటుగా డే అండ్ నైట్ నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్, మెదక్, కరీంనగర్ జిల్లాల జిల్లా స్థాయి వాలీబాల్, కబ్బడి పోటీలను స్థానిక సీనియర్ క్రీడాకారులతో పాటుగా నాయకులతో కలసి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆటల పోటీలతో ప్రతి ఒక్కరిలో పోటితత్వం, క్రీడా స్ఫూర్తి ఏర్పడుతుందని ప్రస్తుత కాలంలో విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత క్రీడలకు ఇవ్వడం లేదని దీనితో విద్యార్థులు యూవత క్రమశిక్షణకు విరుద్ధంగా మారుతున్నారని దీని ప్రభావం ప్రస్తుత కాలంలో చవిచూడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మద్దూరు మండల మాజీ జడ్పిటీసి గిరి కొండల్‌రెడ్డి, మాజీ జడ్పిటీసి నాచగోని పద్మా వెంకట్ గౌడ్, ధూల్మిట్ట గ్రామ తాజామాజీ సర్పంచ్ దుబ్బుడు దీపికా వేణుగోపాల్‌రెడ్డి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, జనగామ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బనక శివరాజ్ యాదవ్, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, ధూల్మిట్ట మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి.రఫి, ధూల్మిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జాల్లా నాయకులు నారోజు శ్రీనివాస్ ధూళిమిట్ట గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ పోతరాజు మదు, సీనియర్ క్రీడాకారులు, ధూల్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు, గ్రామ సీనియర్ క్రీడాకారులు, గ్రామ విధ్యావేత్తలు, వివిధ గ్రామాల క్రీడా కారులు పాల్గొన్నారు.

## చొప్పదండి బిజెపి రూరల్ అధ్యక్షుడిగా మొగిలి మహేష్

**ప్రజాపక్షం/చొప్పదండి:** భారతీయ జనతా పార్టీ చొప్పదండి రూరల్ మండల అధ్యక్షుడిగా ఆర్నకొండ గ్రామానికి చెందిన మొగిలి మహేష్ నియామకం అయ్యారు. బిజెపి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ కాసంనేని వెంకటేశ్వర్ రావు నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఆయన బిజెవైఎం అధ్యక్షునిగా కూడా పని చేశారు. తన నియమాకానికి సహకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి, త్రీమెన్ కమిటీ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ, మాడ వెంకట్ రెడ్డి, గుర్రాల వెంకట్ రెడ్డి, మేకల ప్రభాకర్ యాదవ్, పెరుక శ్రావణ్, జిల్లా నాయకులు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీని క్షేత్ర స్థాయి నుండి మరింత బలోపేతం చేస్తానని, రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసి అభ్యర్థులను గెలిపించేందుకు కృషిచేస్తానని మొగిలి మహేష్ అన్నారు.

## యువతరం ద్వారానే నవ సమాజ నిర్మాణం

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సదయకుమార్



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎన్ఎస్ విభాగాలు నెహ్రు యువ కేంద్ర ఎన్సీసి యువ టూరిజం క్లబ్ ఆద్వర్యంలో జిల్లా యువజన ,క్రీడల శాఖ సహకారముతో జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్డర్ జి.జగదీశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా యువజన ,క్రీడల అధికారి ఖాసింబేగ్, మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక యువత కలిగిన దేశము భారతదేశమని, మన దేశానికి భవిష్యతు దశ, దిశ నిర్ణయించేది ఈ యువతరమేనని , యువత ద్వారానే నవ సమాజ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఏదేశ అభివృద్ధిలోనైనా యువతదే ప్రధాన భాగ స్వామ ఉంటుందని యువత తలచుకుంటే దేనినైనా సాధిస్తుందని తెలిపారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల డాక్టర్ జగదేశ్వర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సదయకుమార్, మాట్లాడుతూ యువత వివేకానందుని యొక్క ఆదర్శాలను పాటించి ముందుకు నడవాలని సమాజం యొక్క అభివృద్ధి యువతరం పైననే ఆధారపడి ఉంటుందని మనందరం దేశ అభివృద్ధిలో భాగస్వాములమవుదామన్నారు. జిల్లా యవజన, క్రీడల అధికారి ఖాసీంబేగ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సదయ్యకుమార్, నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధి సాయిరాం విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామివివేకానంద జయంతి వేడుకలు

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** హుజురాబాద్‌లో ఆజాద్ యూత్‌ఫెడరేషన్ డివిజనల్ అధ్యక్షుడు పంజాల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని పురస్కరించుకుని, హుజురాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్డులో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. స్వామి వివేకానంద అడుగు జాడల్లో యువత నడుచుకుని దేశ భవిష్యత్తుకు ఉపయోగపడాలని తిరుపతి గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంజాల తిరుపతి గౌడ్, బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షునితో పాటు ఆర్ఎంపి మండల అధ్యక్షుడు తోటి ఆర్ఎంపి మిత్రులు శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి, శ్రీనివాస్, మహమ్మద్ గని, తిరుపతి, నాగరాజు, బాలయ్య, తిరుపతి, చందర్ రావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మిక సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

- కల్లు గీత కార్మిక సంఘం పోరాటాలు అభినందనీయం
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** ఆదివారం నాడు సంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో కల్లు గీత కార్మిక సంఘం రూపోందించిన క్యాలెండర్ ను 2025 స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మిక సంఘం పోరాటాలు అభినందనీయమన్నారు. కల్లు గీత కార్మిక సంఘం ,గౌడ కులస్తుల సంక్షేమం కోసం కల్లు గీత కార్మికుల ఉపాది కోసం వృత్తి రక్షణ కోసం కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించి వాటిని అన్నిటిని క్యాలెండర్‌లో పొందుపరిచి ఒక ఆకర్షిణీయమైన నూతన క్యాలెండర్‌ను తీయడం అభిందనీయమని తెలిపారు. గత 10 సంవత్సరాలలో టీఆర్ఎస్ ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమం కోసం, కార్మికుల ఉపాధి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ,చెట్ల పన్ను రద్దు చేయడం ,మూసివేసిన కల్లు దుకాణాలు తెరిపించడం ,జిల్లాలోని టీఎప్‌టీ మంజూరు చేయడం కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిలిపివేయడం హరిత హారంలో ఈత ,తాటి చెట్ల పెంపకాలు చేపట్టడం చెట్టు మీద నుండి పడితే ,మరణిస్తే రూ. 2లక్షలు ఉన్న ఎక్స్‌గ్రేషియా ఐదు లక్షలకు పెంచడం ,బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ,వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం జరిగిందన్నారు. హైదరాబాద్ నక్లస్ రోడ్‌లో నీరా స్టాల్ ను ప్రారంభించడం హైదరాబాద్ కోకాపేటలో గౌడ ఆత్మగౌరవ భవనం కు నిధులు , భూమి మంజూరు చేయడం , 50 సంవత్సరాలకే గీత కార్మికులకు పెన్షన్ ఇవ్వడం ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి గౌడ కులస్తులకు అండగా నిలబడడం జరిగిందన్నారు. సంగారెడ్డి జిల్లాలో గౌడ భవనం కోసం ఎకరం భూమి రూ. 25 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని వారు గుర్తు చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తులకు ఎన్నికలలో అనేకమైన హామీలు ఇచ్చినప్పటికి ఏడాది కాలంలో ఏ ఒక్కటి అమలు చేయలేదని వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో కల్లుగీత కార్మిక సంఘం చేసే పోరాటాలకు టీఆర్ఎస్ పార్టీ తరపున నా తరపున సంపూర్ణ మద్దతు ఇస్తానని గౌడ కులస్తులందరికి అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఆశన్న గౌడ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క నాగరాజు గౌడ్, మాజీ జడ్పీటీసి మల్లాగౌడ్, మాజీ జడ్పీటీస్ మనోహర్ గౌడ్, మాజీ ఎంపిటీసీ పాండుగౌడ్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజన్న గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నరసింహగౌడ్, రామాగౌడ్, పరశురామ్ గౌడ్, సంగారెడ్డి మండల అద్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి, హరీష్‌గౌడ్, నాయకులు వెంకటేశం గౌడ్, నరసింహా గౌడ్ సంగమేశ్వర్ గౌడ్, నాగేంధర్ గౌడ్, ప్రతాప్ గౌడ్, శ్రీదర్‌గౌడ్, చెన్నాగౌడ్, గోపాల్ గౌడ్, పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకనంద జయంతి



**ప్రజాపక్షం/బెజ్జంకి :** యువత స్వామి వివేకనంద ఆశయాలకు అనుగుణంగా మెలగాలని కాంగ్రెస్ పార్టీ మం డలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి అన్నారు.వివేకనంద స్వామి జయంతి వేడుకల సంధర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని వివేకనంద స్వామి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాలులర్పించారు.అనంతరం వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు కర్రావుల సందీప్,జెల్ల ప్రభాకర్,లింగాల శ్రీనివాస్,మచ్చ కుమార్,రావుల నర్సయ్య,కర్రావుల శంకర్,నాగ మల్లేశం,పాల్గొన్నారు.

## వివేకానంద విగ్రహానికి నివాళులు

స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం సంగారెడ్డిలోని ఐబి అతిథి గృహం వద్ద స్వామి వివేకనంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీసీడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి ,మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్, కౌన్సిలర్లు మంజులత, నాగరాజుగౌడ్, లావణ్యప్రభు గౌడ్, విఠల్ ,బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది స్వామి వివేకానంద

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ అభ్యర్థి సి అంజిరెడ్డి

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది స్వామి వివేకానంద అని ఉమ్మడి మెదక్, నిజాంబాద్ కరీంనగర్, అదిలాబాద్ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ అభ్యర్థి సి అంజిరెడ్డి ఉద్ఘాటించారు. స్వామి వివేకానంద 162 జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబి వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి సి.అంజిరెడ్డి, గోదావరి అంజిరెడ్డి, పూల మాలవేసి నివాళ్లు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద నేటి తరానికి భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయమని యువత ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. భారత దేశం ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. యువతలో ఆధ్యాత్మిక ,జాతీయ వాదానికి మెల్కొల్పిన వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. అనంతరం సంగారెడ్డి జిల్లాలో నూతనంగా ఎన్నికైన మండల అద్యక్షులు పట్టణ అద్యక్షులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు ,రాజశేఖర్, రెడ్డి, వెంకట నరసింహా రెడ్డి ,పోచారం రాములు, డాక్టర్, రాజు గౌడ్, బిజేపి సంగారెడ్డి పట్టణ అద్యక్షులు ద్వారాకా రవి ,బిజేపి జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, ఎల్లన్న మీనా గౌడ్, పులం గారి సురేందర్, ,అశ్వంత శ్రీకాంత్‌రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి ,అజయ్, తులసీ ప్రకాష్‌రెడ్డి సాయి రెడ్డి, అభినవ్ ఆనంద్ చంద్రశేఖర్ ఆదిత్య సతీష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలంలోని పలు గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పలు గ్రామాలలోని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులను అందజేశారు. ఆయన వెంట జిల్లా గ్రంధాల సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, చింతల కరుణాకర్ రెడ్డి, లక్ష్మీ కాంతారావు తదితరులు ఉన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుడి 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాజా మాజీ జెడ్పిటిసి పంచ విజయ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుడు చూపిన మార్గంలో భారత దేశ యువత నడవాలని యువత సన్మార్గంలో నడిస్తేనే దేశం బాగుంటుందని, ఆయన ఆశయాలను పునికి పుచ్చుకొని దేశ పౌరులుగా మనము ప్రజలుగా ఆయన ఆశయాలు కనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చలిమేటి నరేందర్, సిద్ధారెడ్డి, మహంకాళి నరేష్ జిపి స్వామి, అబ్దుల్ పాషా, బండారు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడికి సన్మానం

### మేడ్చల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** నూతనంగా నియమితులైన మనోహరాబాద్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బక్క వెంకటేశం గౌడ్ ను మేడ్చల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎల్లంపేట గౌరారం జగన్ గౌడ్ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు, కళ్ళకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, బిజెపి రాష్ట్ర నాయకులు భాషబోయిన చంద్రశేఖర ముదిరాజ్, మనోహరాబాద్ మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, మాజీ మండల అధ్యక్షులు నరేందర్ చారి, బీజేవైఎం నాయకులు నాగరాజు, రాఘవ రెడ్డి, మురళి, గోపు, నాగరాజు, నరేష్ పాల్గొన్నారు.

# యువత ఉద్యోగం సాధించడంలో ముందుండాలి..



హమీల అమలు చేయడంలో కృషి చేస్తా -ఎంఎల్సి అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/బెజ్జంకిః** యువత ఉద్యోగం సాధించడంలో ముందుండాలని అందుకు పోటీ పరీక్షలకు సిద్దమయ్యే విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసేందుకు తా ము ముందుంటామని ఉమ్మిడి మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్సి అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మం డల కేంద్రంలోని స్థానిక సత్యార్జున ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగా మండలంలోని యువకులు ఘన స్వాగతం పలికారు.ముందుగా స్వామి వివేకనంద జయంతి వేడుకల సందర్భంగా స్థానిక వివేకనంద స్వామి విగ్రహానికి పూల మాలలు వేసి నివాలులర్పించారు .అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బైక్ ర్యాలీలో పాల్గొంటూ సావిత్రిభాయి పూలే,చాకలి ఐలమ్మ,డా.బాబా సాహేబ్ అంబేద్కర్,చత్రపతి శివాజీల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాలులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలలో వారు మాట్లాడారు. ఉమ్మిడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్సిగా పోటీ చేస్తున్నందున తనని ఆదరించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తోటపల్లి హరి బాబు,కొంపెల్లి రవిందర్,రాధారపు బాలయ్య,సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శ బోనగిరి మహేందర్,ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సంగెం మధు,గన్నేరువరం,బెజ్జంకి మండలాల ఉపాధ్యాయులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల కార్యాలయాలపై దాడులు దారుణం

### మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌బాబు మండిపాటు

ప్రజాపక్షం/హుస్నాబాద్: ఇందిరమ్మ పేరు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ నాయకులు నేడు వారు చేసిన తప్పులను ప్రశ్నించిన పాపానికి దాడులు చేయడం ఏమిటని ఇందిరమ్మ రాజ్యం అంటే దాడులు చేయడమేనా శాంతియుతంగా ఉన్న రాష్ట్రన్ని గుండాల రాజ్యంగా మార్చుతున్నారని మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌బాబు ఓ పత్రిక ప్రకటనలో మడ్డి పడ్డారు. అదివారం అయన పత్రిక ప్రకటనవిడుదల చేస్తు శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను అరెస్టు చేయడం అమానుషన్నారు. భువనగిరి బిఅర్ ఎస్ పార్టీ కార్యాలయంపై దాడులు చేయడం, హేయమైన చర్యగా వర్ణించారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను తిప్పికొడుతు రాబొవు స్థానిక ఎన్నికల్లో ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి తగు గునపాఠం చెబుతామని హెచ్చరించారు.

# రెండో రోజుకు చేరిన రిలే నిరహార దీక్షలు

### బిజెపి తరఫున పూర్తి మద్దతునిచ్చి దీక్షలో పాల్గొన్న పంజ విజయ్ కుమార్



**ప్రజాపక్షం/నిజాంపేట్:** భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయం మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మీరు డబ్బుల కోసమే అధికారంలోకి వచ్చారా..? రోడ్డు పనులు మధ్యలో నిలిచిపోయి ప్రజలు ప్రాణాలు కోల్పోయి, వారి కుటుంబాలు రోడ్డు పడుతుంటే చోద్యం చూస్తున్నారా అని నిజాంపేట్ మాజీ జెడ్పీటీసీ, మెదక్ బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పంజ విజయ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగారు. నిజాంపేట్ మండల కేంద్రంలో మధ్యలో నిలిచిపోయిన రోడ్డు పనులను ప్రారంభించాలని పలు గ్రామాల ప్రజలు రిలే నిరహార దీక్షలు చేపట్టారు. కాగా ఆదివారం రిలే నిరహార దీక్షలు రెండో రోజుకు చేరుకొగా, పంజ విజయ్ కుమార్ దీక్షలో పాల్గొని భారతీయ జనతా పార్టీ తరఫున సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ దీక్షలో లింగం, సంజీవ్, దుర్గయ్య, మెట్టు లింగం, పాగాలా ఎల్లంయాదవ్, కమ్మరి పల్లి ఎల్లయ్య, నరేష్‌గౌడ్, వెంకట్ గౌడ్‌తో పాటు బీజేపీ నాయకులు శంకర్‌గౌడ్, వడ్ల శ్యాములు, బానుచందర్, ఎల్లగౌడ్, కార్తీక్, లక్ష్మన్ తదితరులున్నారు.

నిజాంపేట మండల కేంద్రంగా నస్కల్ రోడ్డు నిర్మాణం చేయాలని రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. ఈ దీక్షలకు సిపిఎం పార్టీ జిల్లా నాయకురాలు బాలమణి దీక్షస్థలికి వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిజాంపేట నుండి నస్కల్, రాంపూర్, నందగోకులం, నగరం, చల్మెడ, మీదుగా వెళ్లే రోడ్డు పనులు గత ప్రభుత్వ వ్యాయామం లో ప్రారంభం చేసి మధ్యలో నిలిపివేయడం జరిగిందన్నారు.ఇకనైనా కాంట్రాక్ట్ గాని స్థానిక ఎమ్మెల్యే గాని తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, దుర్గయ్య, ఎల్లం యాదవ్, నవీన్, మెట్టులింగం, కొమ్మాట ఎల్లయ్య, రాచకొండ నరసయ్య, మహేష్ పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శ్రీ స్వామి వివేకనంద యూత్ ఆధ్వర్యంలో 16 నిరుపేద కుటుంబాలకు ఒక్కరికి 25కిలోల బియ్యంను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం పంపిణీకి సహకరించిన దాత బాల్‌రాజ్ కృష్ణమూర్తికి స్వామి వివేకానంద యూత్ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అర్థిక సాయం



ప్రజాపక్షం/హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలనికి చెందిన ప్రయివేటు ఉద్యోగి బడుగు రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పట్టణ చెందిన జి అర్ వాకర్స్ అసోసియన్స్ అధ్యక్షుడు 10 వార్డు కౌన్సిలరు గోవింద రవిందర్ బాధిత కుటుంబాన్ని పరమార్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి 5వేల అర్థిక సహయం అందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియన్స్ సభ్యులు శివ, శ్రీనివాస్, రాజేందర్, మాల్లారెడ్డి, బిక్షపతిలు పాల్గొన్నారు.

## కోలి సమాజ్ జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కొట్టాల యాదగిరి



**ప్రజాపక్షం/గజ్వేల్:** అఖిలభారత కోలీ సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ నియమితులయ్యారు. ఆదివారం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నోలో అఖిల భారత కోలి సమాజ్ జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపి వీరేంద్ర కశ్యప్ అధ్యక్షతన అఖిలభారత కోలి సమాజ్ జాతీ య కార్యవర్గ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం, గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ ను జాతీయ కార్యవర్గ సభ్యునిగా నియమిస్తూ ఈ మేరకు నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షులు వీరేంద్ర కశ్యప్, కార్యనిర్వాక అధ్యక్షులు భూపతి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లయన్ హనుమంతు ముదిరాజ్ లతో కలిసి అందజేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన అఖిల భారతకోలీ సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రోటం భూపతి ముదిరాజ్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర కోలి సమాజ్ అధ్యక్షులు లయన్ హన్మంత రావు ముదిరాజ్, వివరించారు.

## సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి లక్ష్యం

### గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**ప్రజాపక్షం/గజ్వేల్:** సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో ఈనెల 13వ తేదీన కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తుండగా, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

## వారి త్యాగాలు వెలకట్టలేనివి

### డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత ప్రధాన మంత్రి పదవి అందివచ్చినప్పటికీ తృణప్రాయంగా వదిలిన సోనియాగాంధీ ఆదర్శ నీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మనోహ రాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామంలో ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొత్త కాపు శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్ష/తరిగొప్పుల:** పదవ తరగతి విద్యనభ్యసించిన 200506 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మండల కేంద్రంలో బాలుర పాఠశాలలో ఆదివారం జరిగింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి గురువులను ఘనంగా సత్కరించడం జరిగింది. పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి ఆనాటి గత స్మృతులను గుర్తు చేసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాంబారి నాగార్జున, జల్లి ప్రశాంత్, పిట్టల వెంకటేష్, శ్రీకాంత్, నాగరాజ్, జల్లి ప్రియాంక, నేతుల రజిత, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని ఖిలాషాపురం హైస్కూల్‌లో 2005 06 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆప్యాయంగా పలకరించుకుంటూ నాటి మధురస్మృతులను తలచుకుని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను, హైస్కూల్ హెచ్‌ఎం భారతి రవీందర్‌లను శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్ర శివారు మా ఇల్లు ప్రజాధరణ అనాథాశ్రమంలో విద్యార్థులకు బజ్జూరి సంతోష్‌కుమార్‌రేవతి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన సంతోష్ కుమార్ దంపతుల ప్రథమ కుమారుడు జనక దత్త వర్ధంతిని పురస్కరించుకుని అతని జ్ఞాపకార్థం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు గంధ సోమయ్య, శ్రవణ్‌కుమార్, సోమేశ్వర్, మణికంఠ్, వెంకన్న, శ్రీనివాస్, రాజు, పూర్ణచందర్, సతీష్, హరిశంకర్, నాగరాజు, కృష్ణమూర్తి, సుధీర్, రమేష్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

### రూ.32.6 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పేద బడుగు బలహీన వర్గాల ఆరోగ్య బాధ్యత ప్రజా ప్రభుత్వందేనని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజవర్గంలోని భూపాలపల్లి పట్టణంతో పాటు భూపాలపల్లి రూరల్, గణపురం, చిట్యాల, మొగుళ్లపల్లి, రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 119 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.32,65,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిదని చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.

**ఘనంగా ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు**

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం కేకు కట్ చేసి పలువురు కాంగ్రెస్ నేతలలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి పిప్పాల రాజేందర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, రూరల్ అధ్యక్షుడు సుంకర రామచంద్రయ్య, సాంబమూర్తి, స్థానిక కౌన్సిలర్లు ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, తోట రంజిత్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు, ఎంపీ ప్రియాంకగాంధి జన్మదిన సందర్భంగా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు మేడ శ్రీనివాస్, మేకల సమ్మయ్య, డీసీసీ కార్యదర్శి బృంగిభాస్కర్, డీసీసీ జాయింట్ సెక్రటరి గొలుసుల దుర్గేష్, బుచ్చిరెడ్డి, క్రాంతి, పట్టణ వార్డు అధ్యక్షులు మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహిళా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వంగాల కళ్యాణి, టౌన్ అధ్యక్షురాలు జక్కుల అనిత, రాష్ట్ర కార్యదర్శి బుట్రెడ్డి శ్రీలత, మండల అధ్యక్షురాలు కామునిజయ, అండాలు, అన్నపూర్ణ, మున్నీ బేగం, శ్రీలత, ఉమామహేశ్వరి, సక్కుబాయి, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి దేశ ప్రఖ్యాతికి కీర్తి వివేకానంద



**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** యువతకు స్ఫూర్తి, దేశ ప్రఖ్యాతి కీర్తికి స్వామి వివేకానంద అని హెల్పింగ్ హాండ్స్ సొసైటీ వ్యవస్థాపకులు, గంట రవీందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని, పూర్వ విద్యార్థుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో, జెడ్‌పిహెచ్‌ఎస్, పాఠశాల ఆవరణంలోని, స్వామి వివేకానంద 162 జయంతి పురస్కరించుకొని, వివేకానంద స్వామికి, పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా, గంట రవీందర్ పాల్గొని మాట్లాడుతూ, ప్రపంచ దేశాల సమావేశాలలో, జానత్యాన్ని ప్రసంగించిన గొప్ప వ్యక్తి వివేకానంద స్వామి అని వారు అన్నారు. స్వామి వివేకానంద, ఆదర్శాలు గొప్పవని, యువత స్వామి వివేకానంద ఆదర్శం తీసుకొని, వారి మార్గంలో నడవాలని వారు అన్నారు. ఇతర దేశాలలో, మన భారతదేశ సాంప్రదాయ, దేశ విశిష్టతను చాటి చెప్పిన గొప్ప వ్యక్తి వివేకానంద స్వామి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక కన్వీనర్, చెన్నూరి, మల్లేశం పూర్వ విద్యార్థులు, ఏదునూరి వీరన్న కేల్లపు లక్ష్మీనారాయణ,గవ్వల మల్లేశం నీలం రమేష్,, కాటం కుమారస్వామి, వంగ మురళి, బిట్ల శ్రీనివాస్, ఏదునూరి నాగరాజు, ఎడ్ల మహేష్, ఎడ్ల రాజు, బెజ్జం అశోక్ రాగల ఉపేందర్, చల్లా కృష్ణారెడ్డి, సోమిరెడ్డి వెంకట్ రెడ్డి,సంపత్ రెడ్డి, వెంకటేష్, మేడ తిరుమలయ్య, కార్తీక్, నీలం సత్యనారాయణ, కర్రె వీరన్న, ఓడపెల్లి రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ ప్రియాంక జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, వయనాడ్ ఎంపీ ప్రియాంకగాంధీ వాద్ర జన్మదిన సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు దేశగాని హరగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో కొడకండ్ల మండల కేంద్రంలో కేక్‌ను కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ పార్లమెంట్‌కు రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యే అవకాశాలు వచ్చినా వాటన్నిటినీ కాదని ప్రజాక్షేత్రంలో పోటీ చేసి గెలిచిన ప్రియాంకగాంధీ యువతకు ఎంతో ఆదర్శనీయమన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు కోల నరేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్, బత్తుల వెంకన్న, నాయకులు యాకేష్, వరుణ్, ఉప్పలయ్య, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించి.. ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/టేకుమట్ల :** టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా నాయకుడు రామచందర్ మాదిగకు ప్రమాదవశాత్తు కాలుకు తీవ్ర గాయాలు కాగా ఆదివారం భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ గాయపడిన రామచందర్ మాదిగను పరామర్శించి ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంతడుపుల సురేష్, అంబాల అనిల్, మంద తిరుపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేణిగుంట్ల సంపత్ మాదిగ, మండల గౌరవ అధ్యక్షుడు అక్కల రాజయ్య, రేణిగుంట్ల శంకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత



**ప్రజాపక్షం/టేకుమట్ల :** మండల కేంద్రానికి చెందిన ఆజ్మీర్ రజిత ఫోన్ ఎక్కడో పడిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సిఈఐఆర్ యాప్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ గుర్తించి ఆదివారం బాధితురాలు అజ్మీర రజితకు ఎస్సై ప్రసాద్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ రాజమౌళి, మల్లయ్య అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్న దొంగతనానికి గురైన అట్టి ఫోన్ వివరాలను సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని అన్నారు. దీని ద్వారా ఫోను దొరికే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోలీసులకు రజిత కృతజ్ఞతలు తెలియజేశారు. పోలీస్ సిబ్బంది రామకృష్ణ పాల్గొన్నారు.

## యువత మందు, గంజాయి డ్రగ్స్‌కు బానిస కావొద్దు

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** యువత మందు, గంజాయి డ్రగ్స్‌కు బానిస కావొద్దని ఏఎస్ఐ సదానంద గౌడ్ అన్నారు. ఆదివారం సీతారాంపురం హెల్త్, ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి, మద్యానికి వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మెయిన్‌రోడ్డు దగ్గర ఉన్న దుర్గమ్మ గుడి వరకు సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం దుర్గమ్మ గుడి ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో గ్రామ యువకులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకన్న, ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి సతీష్, వైస్ చైర్మన్ పుప్పాల విష్ణు, హనుమాజీ, కార్యదర్శి పోరండ్ల మహేందర్, సుధాకర్, సోమేశ్వర్, రమేష్, శివ, ఉపేందర్ పాల్గొన్నారు.

## మహిళలకు రంగవల్లుల పోటీలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా గాంధీ సెంటర్లో 13వ తేదీన ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బజ్జూరి మణికాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గుల పోటీలకు వచ్చేవారు ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలన్నారు. ఆసక్తి గల మహిళలు పాల్గొని సంక్రాంతి ముగ్గుల పోటీలను విజయవంతం చేయాన్నారు. మొదటి బహుమతికి రూ. 3016, రెండవ బహుమతికి రూ.2016, మూడవ బహుమతి రూ. 1016లు అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా తన తండ్రి బజ్జూరి అశోక్ జ్ఞాపకార్థం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఈనెల 13వ తేదీ నుండి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల స్థాయిలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్‌కు మండలంలోని క్రీడాకారులు తమ టీంలను ఎంట్రీ చేయాల్సిందిగా కోరారు. మొదటి బహుమతి రూ.15116, రెండవ బహుమతికి రూ.10116 అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9618475112 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.